క్లుప్తంగా

రుణాలను సకాలంలో చెల్లించాలి



చెక్కు అందిస్తున్న చైర్మన్ చంద్రం

రామాయంపేట(మెదక్): సహకార సంఘం నుంచి రుణాలు పొందిన రైతులు సకాలంలో వాటిని చెల్లించాలని సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం అన్నారు. గురువారం నిజాం పేట మండలం బచ్చురాజ్‌పల్లికి చెందిన రైతు రమావత్ పుల్యానాయక్‌కు కోళ్లఫారం నిర్మాణం కోసం మంజూరైన రూ.13.50 లక్షల చెక్కును ఆయన అందించారు. సంఘం నుంచి ఎల్‌టీ లోన్‌కింద రైతులకు రుణాలిస్తున్నామని, దీనిని సద్వినియోగం చసుకోవాలని అన్నారు. రెండెకరాల మేర పట్టా భూమి ఉన్న వారు లోన్ కోసం సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు లక్ష్మి, లక్ష్మారెడ్డి, ఇతర నాయకులు వెంకటస్వామిగౌడ్, లద్ద నర్సింలు, సీఈఓ పుట్టి నర్సింలు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం నార్సింగిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరారు. గురువారం నార్సింగి సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు వినతి పత్రం అందించారు. వెంటనే ఉన్నతాధికారులకు ఫోన్‌చేసి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న శిశుమందిర్ భవనం పనులను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన షఫీ కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యపాల్‌రెడ్డి, మహంఖాళీ, గురుపాదం తదితరులు పాల్గొన్నారు.

అదనపు వసూళ్లపై ఆగ్రహం

అల్లాదుర్గం(మెదక్): పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరో వైపు గ్యాస్ ఏజెన్సీలు అందినకాడికి దోచుకుంటున్నారు. సిలిండర్‌పై రూ.50 అధికంగా తీసుకోవడంపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లాదుర్గం గ్రామంలో హెచ్‌పీ గ్యాస్ సిలండర్ల సరఫరాను జోగిపేటకు చెందిన ఏజెన్సీ ద్వారా చేస్తారు. సిలిండర్ ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే రూ.1,114 ఉండగా, డోర్ డెలివరికి మరో రూ.10 తీసుకుని రూ.1,125లకు విక్రయించాలి. కాగా రూ.1,180ల చొప్పున సిలిండర్ విక్రయిస్తుండటంతో వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఇదేంటని అడిగితే మా ఇష్టం ఇదే ధరకు అమ్ముతాం.. ఇష్టం ఉంటే తీసుకోండి.. అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారని వినియోగదారులు వాపోయారు. ఈ విషయంపై జోగిపేట గ్యాస్ ఏజెన్సీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.


యువత క్రీడల్లో రాణించాలి



విజేత జట్టుకు నగదు అందజేస్తున్న మన్సూర్

శివ్వంపేట(నర్సాపూర్): యువత క్రీడల్లో రాణించాలని జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. నర్సాపూర్‌లో దివంగత లక్ష్మారెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన గుండ్లపల్లికి చెందిన జట్టుకు కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ రూ.10 వేలు, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి రూ.10వేలు, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి రూ.5వేల నగదు అందజేశారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జట్టు సభ్యులు, తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న శ్రీనివాస్

మెదక్ మున్సిపాలిటీ: మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులకు అందించిన సేవలకు గాను సిద్దార్థ్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ ఇక్రోడ్ విధూషణ్ పురస్కారానికి ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ, సంస్థ వ్యవస్థాపకుడు మధుకర్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. చిలుకూరు బాలాజీ ఆలయఅర్చకుడు రంగరాజన్, కూచిపూడి నృత్యకారిణి పద్మజ పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

- ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా రెండో విడత 'కంటి వెలుగు' ప్రారంభం



పెద్దశంకరంపేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బీబీ.పాటిల్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించిందని జహీరాబాద్ ఎంపీ బీబీ.పాటిల్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి, పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌ఓ రవిప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీఓ రఫీక్ ఉన్నీసా, వైద్యురాలు సారిక, సర్పంచ్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళిపంతులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, వైస్ ఎంపీపీ లక్ష్మీ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్తు, ఎంపీటీసీ వీణ, కో ఆప్షన్ యాదుల్ హుస్సేన్ తదితరులున్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పోతాన్‌శెట్టిపల్లితో పాటు బోనాల్ గ్రామాల్లో గురువారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు నెల్లూరు, మల్లయ్య, ఎంపీపీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుమిత్రరాణి, డాక్టర్ అనీల్‌కుమార్, సాలుబాయి, డాక్టర్ స్రవంతి, ఎఎన్‌ఎం అనురాధ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కోరారు. గురువారం చిన్నశంకరంపేట మండలంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, సర్పంచ్ రాజిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి విజయసేనరెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధూ, బీఆర్‌ఎస్ నాయకులు నరేందర్, రంగారావు, సుధాకర్, శ్రీనివాస్, శంకరయ్య, సాన సత్యనారాయణ, మనోజ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ రంజిత్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, తదితరులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండలం జెడ్ చెరువు తండా, నందిగామ గ్రామాల్లో గురువారం ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేంద్రర్, డాక్టర్ హరిప్రియ, సర్పంచులు అరుణ్, లద్ద ప్రీతి ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్‌ఎస్ సత్తెమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, డాక్టర్ సాయి కృష్ణ, నందిగామ ఉపసర్పంచ్ గెల్లు రాజ్యం, రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సురేష్, కార్యదర్శులు ఆరీఫ్ హుస్సేన్, మమత పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని కుసంగి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ చింత స్వప్న, సర్పంచ్ సయ్యద్ ఆబేదాబేగం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ శాలిని, ఎంపీటీసీ లచ్చమ్మ అంజయ్య, మెదక్ జిల్లా కో ఆప్షన్ సయ్యద్ యూసుఫ్, రైతు సమన్వయ అధ్యక్షుడు శ్రీధర్ చారి, జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ విక్రమ్ గౌడ్, మాజీ సర్పంచ్ మొగుల్ రెడ్డి, పబ్లిక్ హెల్త్‌నర్స్ వసంత, తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్, బండపోతుగల్ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ గురువారం ప్రారంభించారు. కార్యమంలో వైస్ ఎంపీపీ విశ్వంభర, సొసైటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, ఇస్తారీ, కార్యదర్శులు తిరుపతి, ఆనంద్‌లు, ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి, ఎస్‌ఐ మహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

కౌడిపల్లి(నర్సాపూర్): పేద ప్రజల కంటి సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం అమలు చేస్తోందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం కౌడిపల్లి పీహెచ్‌సీ, జాజితండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ఆయన ప్రారంభించి, కంటి పరీక్షలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసి, అద్దాలు పంపిణీ చేస్తారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయనిర్మల, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత, డాక్టర్ శ్రీకాంత్, ప్రవీణ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌గుప్తా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): రేగోడ్ పంచాయతీలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సరోజన ప్రారంభించారు. సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 వరకు క్యాంపు ఉంటుందని, మొదటి రోజు 125 మందికి కళ్ల పరీక్షలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జాన్సీ, తహసీల్దార్ లక్ష్మణ్, ఎస్‌ఐ సత్యనారాయణ, సర్పంచ్ నర్సింహులు, ఎంపీటీసీ నర్సింహులు, సీహెచ్‌ఓ సిద్దప్ప, కార్యదర్శి రమేశ్ ఉన్నారు.



చిన్నశంకరంపేట: కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

తూప్రాన్: పట్టణంలోని మున్సిపల్ 4వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆర్డీఓ శ్యాంప్రకాశ్, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, కమిషనర్ మోహన్‌లతో కలిసి గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి సందర్శించారు. శిబిరంలో 200 మంది కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సీతారాం తండా, తుక్కాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల ప్రారంభిచారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, మాధవి, ఉప సర్పంచ్ శోభ, ఎంపీటీసీ లలిత, ఇన్‌చార్జ్ డీపీఓ రాజేంద్రప్రసాద్, ఎంపీడీఓ గణేష్ రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, కొల్చారం, రంగంపేట డాక్టర్లు రమేష్, హర్షిత, ఎస్‌ఐ శ్రీనివాస్ గౌడ్, సీహెచ్‌ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండో విడత ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, వైద్యాధికారి డా.శిరీష పాల్గొన్నారు.



కౌడిపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



రేగోడ్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సరోజన



టేక్మాల్: కుసంగిలో నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



రామాయంపేట: పరీక్ష చేయించుకుంటున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



తూప్రాన్‌లో శిబిరాన్ని పరిశీలిస్తున్న గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి

'కంటి వెలుగు' శిబిరాల సందర్శన



తిర్మాలపూర్‌లో శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హరీశ్

నర్సాపూర్ రూరల్: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన శిబిరాలను కలెక్టర్ హరీశ్ గురువారం పరిశీలించారు. మండలం తిర్మలాపూర్‌లో శిబిరంలో ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. ఉదయం 9గంటల నుంచి 4 గంటల విధిగా కంటి పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేయాలని సూచించారు. 8 సభ్యులతో కూడిన 40 వైద్య బృందాలు జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలు 75 వార్డుల్లో పర్యటిస్తున్నాయని అన్నారు. జూన్ 28 వరకు 544 శిబిరాల ద్వారా 4,72,802 మందికి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పరీక్షలను పక్కాగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

పాపన్నపేట (మెదక్): రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి సమస్యలున్న వారికి శిబిరాల్లో పక్కాగా పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం పాపన్నపేటలో ఎంపీపీ చందనతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్యాంపును తనిఖీ చేసి, సిబ్బదికి పలు సూచనలు చేశారు. మండలంలో మొత్తం మూడు కేంద్రాలు ఏర్పాటు చేయగా 287 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 62 మందికి కంటి అద్దాలు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర చారి, సర్పంచ్ గురుమూర్తి గౌడ్, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ సౌమ్య, హరి ప్రసాద్, చందర్ పాల్గొన్నారు.



వైద్యులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

ఫుట్‌పాత్‌పై ట్రాన్స్‌ఫార్మర్



నర్సాపూర్: ముందుకు చూపు లేకుండా విద్యుత్, మున్సిపల్ అధికారులు తీసుకున్న నిర్ణయంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని మెదక్ రోడ్డులో పాదచారులు నడిచేందుకు వేసిన ఫుట్‌పాత్‌పై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం, దాని చుట్టూ కనీసం కంచె కూడా లేకపోవడంతో పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న ఎర్త్ వైర్ బయటకు ఉండడంతో దాని పక్కనుంచే ఎవరైనా వెళితే ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని బయాందోళన చెందుతున్నారు. ఈవిషయమై మండల విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా త్వరలోనే ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలిస్తామని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ మాఘ అమావాస్యకు ఏర్పాట్లు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయంలో ఈ నెల 21 శనివారం మాఘ అమావాస్య సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయ ఆవరణలోని కోనేరును శుభ్రం చేసి పూజలకు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

◆ నేటి నుంచి వార్షికోత్సవాలు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని చిత్తారమ్మమ ఆలయ వార్షికోత్సవాలు ఈ నెల 20 నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 20న ఉదయం అమ్మవారికి శత ఘటాభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురారోహణ, 21న విశ్వపూజ, చండీహోమం, నిత్య బలిహార ఆశీర్వాచనం, 22న అమ్మవారి కల్యాణం, ఒడిబియ్యం, 23న అన్నదానం, బోనాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

◆ ఎల్లమ్మ జాతర ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి ఎల్లమ్మ జాతర గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అమ్మవారికి బోనాలు, శనివారం ఎల్లమ్మ జమదగ్ని కల్యాణం, ఆదివారం నాగవెళ్లి కార్యక్రమంతో జాతర ముగుస్తుందని ఉత్సవ కమిటీ చైర్మన్ రామాగౌడ్ తెలిపారు.

◆ 'పది' విద్యార్థులకు స్నాక్స్

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ సొంతం అవుతుందని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట ఉన్నత పాఠశాలలో ఐకేపీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఫిబ్రవరి ఆఖరు వరకు ప్రతీ రోజు స్నాక్స్ అందజేస్తామని తెలిపారు. సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీడీఓ రఫీక్ ఉన్నీసా, ఎంపీటీసీ వీణ, సూపరింటెండెంట్ షకీల్, ఏపీఎం గోపాల్, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న మల్లేశ్ గౌడ్

నర్సాపూర్ రూరల్: వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు పని చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ వల్దాస్ మల్లేష్ గౌడ్ కోరారు. గురువారం మండలంలోని తుజాల్‌పూర్‌లో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని, ప్రధాని మోదీ పాలన, పథకాలు, దేశ అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పోతురాజు అనిల్, నర్సాపూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ప్రశాంత్, తుజాల్ పూర్ బూత్ అధ్యక్షులు కుమార్, గ్రామ యువకులు శ్రీకాంత్, యాదగిరి, రామ్, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంటలో అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త బాస యాదయ్య కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గురువారం పరామర్శించారు. యాదయ్య పార్థివ దేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. మృతుడి భార్యకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నందిగామకు చెందిన వార్డు మెంబర్లు ఇమామ్ సాబ్, గెల్లు కృష్ణలను పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఓబీసీ సెల్ నాయకుడు రామచంద్ర గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, స్వామి, మోహన్ రెడ్డి, మసుద్ అలీ, రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, నాగరాజు, లచ్చయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని కాళ్ళకల్‌కు చెందిన నాగరాజు, కుమ్మరి మహేశ్‌లను గురువారం కాంగ్రెస్ నాయకుడు జశ్వంత్‌రెడ్డి పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న దొడ్ల మహేశ్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఆయనతో నాయకులు గోవర్ధన్, లడ్డు యాదవ్, ఆంజనేయులు, తేజ, దినేష్ ఉన్నారు.

బీమా అందించాలి

మనోహరాబాద్(తూప్రాన్): శ్రీనిధి లోన్‌లో తీసుకున్న గేదె మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోయిన కుటుంబానికి బీమా అందజేయాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన ఎర్ర వెంకటమ్మ శ్రీనిధి లోన్‌లో పాడి గేదెతో పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. గేదె మృతితో ఆమె కుటుంబానికి ఆధారం లేకుండా పోయింది. అధికారులు గేదెకు బీమా అందించి ఆదుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్ రేణుకుమార్ అధికారులను కోరారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నర్సాపూర్ రూరల్: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చూడాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలాపూర్‌లో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు కంటి సమస్యలను తొలగించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని, పరీక్షలు చేసి మందులు, అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ బాబినాయక్, ఏఎంసీ చైర్మన్ రాజు యాదవ్, జిల్లా కో ఆప్షన్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు, అశోక్ గౌడ్, భోగ శేఖర్, రాహుఫ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సర్పంచ్‌లు బిక్కు నాయక్, కవిత, వెంకటేష్ గౌడ్, సేనాధిపతి, లావణ్య, ఎంపీటీసీ సంధ్యారాణి, సత్యం గౌడ్, సుధాకర్ రెడ్డి, మొహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భాధారణతో పశు అభివృద్ధి



మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వినోద, ఎంపీడీఓ శశిప్రభ

చిలప్‌చెడ్(నర్సాపూర్): కృత్రిమ గర్భాధారణతో మేలైన పశువుల ఎంపికకు అవకాశం ఉంటుందని ఇన్‌చార్జ్ వెటర్నరీ సర్జన్ ప్రియాంక అన్నారు. గురువారం చిలప్‌చెడ్ మండలం గుజిరి తండాలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ఎంపీపీ వినోద, ఎంపీడీఓ శశిప్రభ హాజరయ్యారు. అనంతరం డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పాడి పశువుల్లో అత్యున్నత జన్యు లక్షణాలు కలిగిన ఆబోతులు, దున్నల వీర్యాన్ని సేకరించి, ఆడ పశువుల గర్భధారణకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. తండాలో సుమారు 50 గేదెలకు గర్భాధారణలు చేశామని, చూలు కట్టిన గేదె పాల ఉత్పత్తికి మందులు అందించినట్లు పేర్కొన్నారు. తండాలోని మరో 150 పశువులకు వివిధ రకాల వ్యాధులకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణమోహన్, కార్యదర్శి నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్, సిబ్బంది శంకర్, అవవింద్, గోపాలమిత్ర దశరథ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మెదక్ మున్సిపాలిటీ: టీపీటీఎఫ్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి తల్లి అనసూయమ్మ గుండెపోటుతో గురువారం మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పరామర్శించారు. మృతదేహానికి నివాళులర్పించి, శ్రీనివాస్ రెడ్డిని ఓదార్చారు. ఎమ్మెల్యేతో జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు సమియోద్దీన్, ప్రభు రెడ్డి, నాగపూర్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్,కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



శిక్షణ పూర్తిచేసుకున్న డీలర్లతో శాస్త్రవేత్తలు

ముగిసిన ఫర్టిలైజర్ డీలర్ల శిక్షణ

కౌడిపల్లి(నర్సాపూర్): ఆత్మ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డీలర్లకు తునికి కేవీకేలో అందించిన శిక్షణ పూర్తి అయినట్లు కోఆర్డినేటర్ నరేందర్, అమరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో విడతలో 40మంది డీలర్లకు వారానికి ఒక రోజు చొప్పున 48 వారాల పాటు సస్యరక్షణ, చీడపీడల నివారణ, విత్తనాలు, ఎరువులు, క్రిమీ సంహారక మందుల వాడకంపై శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణలో క్షేత్ర పర్యటన సైతం నిర్వహించామని, త్వరలో వార్షిక పరీక్షలు ఉంటాయని, ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రంలో కేవీకే హెడ్, సంబాజీ నల్కర్, శాస్త్రవేత్తలు రవికుమార్, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి డీలర్లు పాల్గొన్నారు.